TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 22 బుధవారం 2 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in




## కుల మతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్

# విఘాతం



పల్వల్ (అక్టోబర్ 1) : కులమతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ఐక్యతను విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్వల్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. కుల రాజకీయాలు, అవినీతి, రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై కాంగ్రెస్‌ను తప్పుపట్టారు. "ఒక సామాన్య కార్యకర్తగా చాలాకాలంగా హర్యానా రాజకీయాలను ఆమూలాగ్రంగా నేను గమనించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకునే అవకాశం ఇటీవల నాకు కలిగింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఇదే నా చివరి ర్యాలీ. అయితే ఇది ఒక ప్రత్యేకమైన ర్యాలీగా ఎప్పటికీ

మిగతా 2లో...

## కాంగ్రెస్ అరచేతిలో

# వైకుంఠం చూపిస్తోంది



ఢిల్లీ (అక్టోబర్ 1) : కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠ చూపిస్తోందని అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోందని మండిపడ్డారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అటకెక్కించారని ఎద్దేవా చేశారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో హామీల పేరిట అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. తెలంగాణలో హైడ్రా పేరిట డ్రామా సృష్టిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. హర్యానాలో కాంగ్రెస్ నేతలు 7 హామీలు అంటున్నారని... ఇక్కడి ప్రజలకు కాంగ్రెస్‌ను నమ్మొద్దు అని చెప్పానని లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. కొత్త కొత్త డ్రామాలు తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో మోస పోయిన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కుటుంబం, బంధుప్రీతి, మైనార్టీ బుజ్జగింపులు, కులాల మతాల మధ్య చిచ్చుపెట్టే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు 6 గ్యారంటీలు అన్నారని, ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను ఓట్లకోసం నమ్మించి దగా చేస్తున్నారని మండిపడ్డారు.

2లో

# ఎవ్వరినీ వదలను

## ఆ ప్రచారం చేసింది బీఆర్ఎస్ నేతలే..



హైదరాబాద్ (అక్టోబర్ 1) : తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, తనపై తప్పుడు పోస్టులు పెట్టింది బీఆర్ఎస్ నేతలేనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. అధికారిక కార్యక్రమంలో భాగంగా ఒక

మిగతా 2లో...

## నేటినుంచే

# బతుకమ్మ సందడి

- ఊరూవాడా ఇక సందడే సందడి
- శరన్నవరాత్రికి సిద్ధమయిన అమ్మవారి ఆలయాలు

నిజామాబాద్, (అక్టోబర్ 1) : శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి

2లో

# బిజెపి దీక్షతో కాంగ్రెస్‌లో భయం

- ఇందిరాపార్క్ వద్ద దీక్షలో ఎంపి అర్వింద్




హైదరాబాద్, (అక్టోబర్ 1) : బీజేపీ చేపట్టిన రైతుదీక్షతో కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రైతు దీక్ష కొనసాగుతోంది. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ 24 గంటల నిరంతర దీక్షలో

మిగతా 2లో...

# నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

➢ తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు

అమరావతి/హైదరాబాద్, (అక్టోబర్ 1) : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి 14న స్కూళ్లు తెరచుకోనున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం

2లో

## మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష

# ఉద్యమమే



హైదరాబాద్, (అక్టోబర్ 1) : మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమం చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసీని ప్యూరిఫైర్ రివర్‌గా మార్చాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతిపక్షాలకు మానవత్వం లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లకు మానవత్వం లేదని విమర్శించారు. నల్గొండ జిల్లా గ్రౌండ్ వాటర్‌లో ఫ్లోరెడ్ ఎక్కువని తెలిపారు. పది సంవత్సరాలు పాలించి లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మూసీలో పారేది విషపు నీళ్లని.. తెలంగాణ వచ్చాక మూసీ స్థితి మారుతుందని అనుకున్నామన్నారు. మూసీ కోసం కేటీఆర్ వెయ్యి కోట్ల అప్పు తెచ్చారన్నారు. అయితే మూడు నాలుగు కోట్లు పెట్టి వాళ్లు విల్లా

మిగతా 2లో...

## భద్రతపై ఇచ్చిన హామీలపై


# కానరాని చర్యలు

- సిఎం మమతా బెనర్జీ చర్యలపై వైద్యుల అనుమానం
- మరోమారు ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్లు



కోల్‌కతా, (అక్టోబర్ 1) : కోల్‌కతలాలో జూనియర్ వైద్యులు మరోమారు ఆందోళనకు దిగారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించి బాధితురాలికి

2లో



# అక్టోబర్ 6న జనతా కా అదాలత్

న్యూఢిల్లీ, (అక్టోబర్ 1) : ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జనతా కా అదాలత్‌ను మరోసారి నిర్వహించనున్నారు. అక్టోబర్ 6వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలోని చత్రశాల్ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని ఆయన చేపట్టనున్నారు. సెప్టెంబర్ 22వ తేదీన ఇదే కార్యక్రమాన్ని అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రజలతో నేరుగా ప్రభుత్వం సంబంధాలు కలిగి ఉండేలా ఈ జనతా కా అదాలత్ కార్యక్రమాన్ని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తెరపైకి తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం వేదికగా ప్రజలు.. తమ సమస్యలను ప్రభుత్వంలోని మంత్రులతోపాటు ఉన్నతాధికారులతో నేరుగా విన్నవించుకోవచ్చు. ప్రజలు, ప్రభుత్వం మధ్య దూరాన్ని తగ్గించుకొనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన్ని తీహార్ జైలుకు తరలించింది. ఈ కేసులో ఆయనకు ఇటీవల సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ముఖ్యమంత్రిగా ఎక్కడా సంతకం చేయవద్దంటూ సీఎం కేజ్రీవాల్‌కు షరతు సైతం కోర్టు విధించింది. దీంతో జైలు నుంచి విడుదలైన అరవింద్ కేజ్రీవాల్.. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జనతా కా అదాలత్‌ను ఏర్పాటు చేశారు. రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే బీజేపీలో చోటు చేసుకున్న పరిణామాలతోపాటు ప్రధాని నరేంద్రమోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఆ మరునాడు

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## కులానికి కూడా పెట్టుబడి కావాలా?

ఎవరికీలేని ఘన చరిత్ర మనకుంది! వేద కాలంనాటి గాయత్రి మంత్రాన్ని ఇప్పటికీ ఉచ్చరిస్తూనే ఉన్నాం. రెండువేల ఏళ్లనాటి మహాకావ్యాలు, పురాణాల విశేషాలను ఇంకా వింటూనే ఉన్నాం. శతాబ్దాల కిందటే జనభా షగా సంస్కృతం అంతరించినా దాని పదాలను ఇంకా వాడుకుంటూనే ఉన్నాం. ఎప్పుడో పుట్టిన జ్యోతిష్య శాస్త్రాన్ని ఇంకా నమ్ముతూనే ఉన్నాం. జాతక చక్రాన్ని బట్టి జీవిత ఎత్తుపల్లాలపై లెక్కలు వేసుకుంటూనే ఉన్నాం. కాల క్రమంలో మార్పులకు లోనైనా కులం నిర్దేశించే పద్ధతుల కింద ఇంకా జీవిస్తూనే ఉన్నాం. గతాన్ని ఇంత గట్టిగా పాటించే మనం కళ్లముందు జరిగిన ఒకనాటి పరిణామాలను అక్షరబద్ధం చేయటంలో చాలా వెనుకబడి ఉండటమే విచిత్రం! రాజుల చరిత్రా మనకు క్రమబద్ధంగా లభించదు. ఏ గ్రంథం ఎప్పటిదో, దాన్ని రాసింది ఎవరో చెప్పలేని పరిస్థితి ఇంకా ఉంది. ఒకరి పేరుతో ఉన్న గ్రంథం పలువురు రాయటం మనకు సహజం! వారెవరో తేల్చుకోలేని అశక్తతా అంతకంటే నిజం! పరమ పవిత్రం అనుకున్న గ్రంథాల్లో మార్పులూ చేర్పులూ జరిగాయి. ప్రక్షిప్తాల్లేని ప్రాచీన సాహిత్యం ఇదీ అని నిర్దిష్టంగా చెప్పలేం. వీటన్నిటికీ కాలనిర్ణయం చేయటం ఇప్పటికీ కత్తిమీద సామే! అందుకే మన చరిత్రలో పలు సంఘటనలను ఊహలకు పదునుపెట్టి అర్థం చేసుకోవటం చాలా ఎక్కువ. కాలంలో వెనక్కి వెళ్లిన కొద్దీ ఈ అవసరం బాగా పెరుగుతుంది. ముందు కొచ్చిన కొద్దీ పరిస్థితి కొంత తేటపడుతుంది. అందుకే రెండుమూడు వందలేళ్లనాటి పరిణామాలను అర్థం చేసుకోవటంలో సాపేక్షికంగా ఇబ్బందులు తక్కువ. కులాలు ఎప్పటి నుంచో ఉన్నా వాటి ఘనతల గురించి చరిత్రలు రాయటం గడిచిన వందేళ్లలోనే ఎక్కువ. కులవృత్తాం తాలు, కులదీపికలు అలానే పుట్టుకొచ్చాయి. అవెంత పాక్షిక దృష్టితో రాసినా వాటి ద్వారానూ కొన్ని పరిణామాలు తెలుస్తాయి. అన్ని భాషల్లోనూ అవి ఉన్నా మహారాష్ట్రలో వాటి సంఖ్య కాస్త ఎక్కువ. వాటిని నిశితంగా పరిశీలించి కులాల్లో వస్తున్న మార్పులను వివరించే అధ్యయనాలూ వచ్చాయి. మహారాష్ట్రలో చిత్పావన్ బ్రాహ్మణుల గురించి.. చరిత్రకారులు మోరీన్ ఎల్.పి. పాటర్సన్, రవీందర్ కుమార్ చేసిన అధ్యయనాలు పలు ఆసక్తికరమైన విషయాలను వెలుగులోకి తెచ్చాయి. కులాలకు రిజర్వేషన్లు, అధికారంలో సముచిత వాటాలుండాలనే వాదనలు ఎప్పటి నుంచో ఉన్నాయి. కులపక్షపాతం అన్నిస్థాయిల్లో వేళ్లూనుకుందని భావించ టమూ మనకు కొత్తకాదు. ఆధునిక చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఆ భావన బలహీనపడకుండా ఉండటానికి గట్టికారణాలే ఉన్నాయి. రాజకీయ అధికారాన్ని చలాయించే కులాలు చూపించినపక్షపాతాన్ని చాలా మంది కళ్లారా చూశారు. ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా ఉన్నవారు బంధుగణాలకు వీలున్న చోట్లఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలూ అదే చేశారు. అలా చేయటం.. సమన్యాయపాలనకు విరుద్ధమని వారికి తెలియదనలేం. కులప్రీతి దృష్ట్యా అది తప్పుకాదనే ధోరణి చాలామంది అంతరాంతాలల్లో నాటుకుపోయింది.

## అక్టోబర్ 6న జనతా కా అదాలత్

ఆమ్ ఆద్మీ పార్టీ శాసన సభ పక్షం సమావేశమైంది. దీంతో అతిషిని ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దీంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో సీఎం అరవింద్ కేజ్రీవాల్ సమావేశమ్యారు. అందులోభాగంగా తన ముఖ్యమంత్రి పదవికీ రాజీనామా లేఖతోపాటు అతిషిని సీఎంగా పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్న పత్రాలను ఢిల్లీ ఎల్జీకి అందజేశారు. దాంతో ఢిల్లీ సీఎంగా అతిషి బాధ్యతలు చేపట్టారు. ఇక అక్టోబర్ 6వ తేదీన చాత్రశాల్ స్టేడియంలో ఈ 'జనతా కా అదాలత్' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో నాటి నుంచి ఆయన జైల్లోనే ఉండిపోయారు. అలాగే ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సైతం తీహాడ్ జైల్లోనే ఉన్నారు. దీంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరిగిందని ఆ పార్టీలోని సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది నవంబర్‌లోనే అంటే.. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతోనే నిర్వహించాలని అరవింద్ కేజ్రీవాల్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కానీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే నిర్వహిస్తామని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. అదీకాక.. రానున్న ఎన్నికల్లో ప్రజలు తన పార్టీని గెలిపిస్తే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టిస్తానంటూ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అందుకోసమే తాను ముఖ్యమంత్రి పదవికీ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం

గుర్తిండిపోయేలా మీరు చేశారు" అని మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రామమందిర నిర్మాణానికి అడ్డుపడిందని, జమ్మూకశ్మీర్‌లో సంపూర్ణంగా రాజ్యాంగాన్ని అమలు కానీయలేదని, అసెంబ్లీల్లో, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ పాటించలేదని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేదని, కేవలం సొంత కుటుంబం కోసమే పనిచేసిందని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నో పాపాలు చేసినప్పటకీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే కలలు కంటోందని అన్నారు. కులతత్వాన్ని ప్రచారం చేస్తూ దేశభక్తిని అణగదొక్కాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. దేశభక్తుల ఐక్యతను దెబ్బతీయాలనుకుంటోందని ఆరోపించారు. హర్యానా ప్రజలు సమైక్యంగా నిలిచి అభివృద్ధికే ఓటు వేయాలని కోరారు. దేశాన్ని ప్రేమించే వారంతా ఐక్యంగా ఉంటామని హర్యానా ప్రజలు ప్రతిన పూనాలన్నారు.

## భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసనలు తెలిపిన వైద్య విద్యార్థులు ఇటీవల ఆందోళనలు విరమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూనియర్ వైద్యులు మంగళవారం తిరిగి ఆందోళనలు చేపట్టారు. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల వైఖరి కనిపించడం లేదని వారు ఆరోపించారు. మా భద్రతకు సంబంధించిన డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల వైఖరి కనిపించడం లేదు. సీఎం మమతా బెనర్జీ చర్చల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విధులకు శాశ్వతంగా విరమణ తెలిపి ఆందోళనలు కొనసాగించాలని నిర్ణయించాం అని డాక్టరలు పేర్కొన్నారు. అదేవిధంగా తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఇది పూర్తిస్థాయిలో కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఇక, సెంట్రల్ కోల్‌కతాలోని స్వేర్ కళాశాల నుంచి ధర్మతల వరకు బుధవారం జూనియర్ వైద్యులు మార్చ్‌కు పిలుపునిచ్చారు. తమతో పాటు ఈ మార్చ్‌లో పాల్గొనాలని ప్రజలను కోరారు. పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఘటన పెనుదుమారం రేపడంతో సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో వైద్య విద్యార్థులు విధుల్లో చేరాలని సూచించింది. ఇక, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలుజరిపి తమడిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో 42 రోజులు కొనసాగించిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఇదిలాఉండగా.. హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థికి న్యాయం చేయాలనేది వైద్య విద్యార్థుల ప్రధాన డిమాండ్. ఇక,ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను విధులనుంచితొలగించడం,రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో భద్రతాచర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో పోలీసుల రక్షణను పెంచాలని, శాశ్వత మహిళా పోలీసు సిబ్బందిని నియమించాలనేవి వారి డిమాండ్లు.

## నేటినుంచే బతుకమ్మ సందడి

నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా చేస్తారు. ఎపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి. దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఏటా 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి ఆడిపాడుతారు. పూలతో ముచ్చటగా బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసి చెరువులు కుంటలు నిండడంతో ఎక్కడ చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు.

## బిజెపి దీక్షతో కాంగ్రెస్‌లో భయం

ఉన్నారు. వీరి దీక్షకు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. మంగళవారం ఉదయం ఇందిరాపార్క్ వద్దకు చేరుకున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ దీక్షకు మద్దతుతెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీక్షపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారని... ఆయనకు వయసు మీద పడిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రాంతీయ పంటలను విస్మరించారని.. ఇప్పుడు రేవంత్ అదే ఫాలో అవుతున్నారని మండిపడ్డారు. హైడ్రాపై హైకోర్ట్ మొట్టి కాయలు వేసిందన్నారు. ముస్లింల ఇండ్లను ముట్టుకోలేదు. చుట్టాలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నేతలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ టార్గెట్ అంతా హిందువులే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం రేవంత్ నైజమన్నారు. 2 పంటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయం చేశారన్నారు. గుజరాత్ ఆదాయం మోదీ హయాంలో ఎంత పెరిగిందో తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పైసలు ఎలా సంపాదించాలనే ధ్యాసనే ఉందంటూ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్‌లు చేసి జైళ్లల్లోకి వెళ్లారన్నారు. కేసీఆర్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల్లో ఉంటాడో పీకుతాడో తెలియదంటూ కామెంట్స్ చేశారు. కేటీఆర్, కవితల మోసం చూసి ఎవ్వరూ కూడా ఓటు వేయరన్నారు. మొన్నటి వరకు ముసలోడు కేసీఆర్ ఉండే ఇప్పుడు ఆయన వయస్సు 74. ఇక ఇతనితో ఏం కాదు అంటూ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా... రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిర పార్క్ వద్ద 24 గంటలుగా బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ నిరంతర దీక్ష చేస్తున్నారు. రుణమాఫీ సగంమందికి కూడా పూర్తి చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. వెంటనే అందరికీ 2 లక్షల రుణమాఫీ చేయాలని కమలం పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. రైతు భరోసా, బోనస్ కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా.. బీజేపీ దీక్షపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. బీజేపీ పాలిత రాష్టాల్లో్ర ఎక్కడైనా రుణమాఫీ చేశారా అని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం రైతుల ఆదాయం రెట్టింపు చేసిందా అని మంత్రి తుమ్మల అడిగారు. మంత్రి తుమ్మల వ్యాఖ్యలకు మహేశ్వర రెడ్డి, ఈటల కౌంటర్ ఇవ్వనున్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు 24 గంటల దీక్షను బీజేపీ నేతలు విరమించనున్నారు.

## నేటినుంచి ఉభయ రాష్టాల్లో్ర స్కూళ్లకు సెలవులు

ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబర్ 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా.. ఈ సెలవులను అక్టోబర్ 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ నెలలో అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్ లోని స్కూళ్లు, పాఠశాలలకు సెలవులే సెలవులు ఉండనున్నాయి. ఈ సంవత్సరంలో అత్యధికంగా ఈ నెలలోనే ఎక్కువ పండుగులు వచ్చాయి. దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడంతో విద్యార్థులకు భారీగా సెలవులు లభించాయి. ఈ రెండు పండుగుల దృష్ట్యా అక్టోబర్ నెలలో ఏకంగా స్కూల్స్ 16 రోజుల పాటు మూతపడనున్నాయి. అక్టోబర్ 3 నుంచి 14 వరకు ఏపీలో దసరా సెలవులు ప్రకటించగా.. అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఏకంగా 13 రోజుల పాటు తెలంగాణ సర్కార్ దసరా సెలవులు ప్రకటించింది. తెలంగాణలో బతుకమ్మ సంబరాలు కూడా దసరా పండుగ ముందు ప్రారంభం కానున్నాయి. ఈ సంబరాలు మొత్తం 9 రోజులు ఉంటాయి. ఎంగిలి బతుకమ్మ పండుగ అక్టోబర్ 2న ఉండనుంది. ఆరోజు ఎలాగో గాంధీ జయంతి కాబట్టి.. పాఠశాలలకు అఫీషియల్ హాలిడే. అక్టోబర్ 31న దీపావళి పండుగ సందర్భంగా.. స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అక్టోబర్ 20, 27 తేదీల్లో ఆదివారాలు కూడా కలిపి ఏకంగా ఈ నెల దాదాపుగా 16 రోజులు విద్యార్థులకు సెలవులు ఉంటాయి. అంటే.. అక్టోబర్‌లో స్కూల్స్ పని చేసేది కేవలం 14 రోజులు మాత్రమే.

## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోంది

కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. కౌలు రైతులకు రూ.15 వేలు భరోసా అన్నారని, కానీ నెరవేర్చలేదని చెప్పారు. రైతుబంధు పేరిట అన్నీ బంద్ పెట్టారన్నారు. గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు అన్నారని, కానీ అమలు చేయలేదన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మహిళలకు ఎన్నికల్లో ఏడాదికి లక్ష రూపాయలు అన్నారని, అవి ఎప్పుడిస్తారో కూడా తెలియడం లేదన్నారు. మొత్తం తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి రావడానికే సరిపోతుంది కానీ ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని లక్ష్మణ్ విమర్శించారు. జీతాల మందం అప్పులు తెస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది 6 లక్షల మంది విద్యార్థులకు డబ్బులు లోన్ రూపంలో ఇస్తామని చెప్పారని అన్నారు. రైతులకు ఇచ్చింది రూ. 17 వేల కోట్లు మాత్రమేనని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మొదటి విడతలో రూ. 15 వేల కోట్లు అన్నారని ఆయన ప్రస్తావించారు. ఎంపీలు పార్లమెంట్‌లో తప్పుడు అంశాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు చట్టం తీసుకురాలేదని ఎంపీ లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమమే

కొనుక్కుంటే.. గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న వాళ్లు మూసీ పక్కన ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు...

కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే మొఖమే లేదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వచ్చి మూసీ ప్రక్షాళనపై మాట్లాడాలన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లేవకుండా చేస్తానన్నారు. కేసీఆర్, కేటీఆర్ నాయకులు కాదని.. రాజకీయ నాయకులే అంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్, కేటీఆర్ మా ఊరిలో బస చేద్దాం. మా ఊరిలో టిఫిన్ కూడా చేయలేవు" అంటూ.. మాయమై పోతున్నడమ్మ మనిషిన్నవాడు అనే పాటను మంత్రి గుర్తు చేశారు. "మీరు మనుషులేనా? కనీసం మానవత్వం లేదా? మూసీ డెవలప్‌మెంట్ బోర్డు అన్నావ్ కదా ఏమైంది? లక్షల కోట్లు సంపాదించావ్.. పేదలపై కొంచెం కూడా జాలి లేదా? కాళేశ్వరం ఒక తుగ్లక్ పని.. మల్లన్న సాగర్ నిర్వాసితులను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిందో చూశాం.. మూసీ పరిస్థితి ఎలా ఉందో కేసీఆర్ దగ్గర ఓఎస్డీగా పనిచేసిన ప్రియాంక వర్గీస్‌ను అడగండి. మల్లన్న సాగర్ నిర్వాసితులను పోలీసులతో ఎందుకు కొట్టించారు. మూసీ ప్రక్షాళన చేస్తే కమిషన్ రాదని మొదలు పెట్టలేదా? పదేండ్లు అధికారంలో ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో అలా ఓడిపోవడానికి సిగ్గు లేదా?" అంటూ విమర్శలు గుప్పించారు.

మూసీ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. "నేను నల్గొండ వ్యక్తిగా, మూసీ బాధితుడిగా మాట్లాడుతున్నాను. మమ్మల్ని సావమంటావా? సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్ వాళ్లు గోదావరి జలాలతో సంతోషంగా ఉండాలి. నల్గొండ మూసీ మురికితో చావాలా? మూసీ నీళ్లను అమెరికా తీసుకెళ్ళి టెస్ట్ చేయించండి. నల్గొండ వచ్చినా, వయా నల్గొండ వెళ్ళినా అక్కడి ప్రజలు నీకు బుద్ధి చెప్తారు. జిల్లా పరిషత్ బడుల్లో చదివిన మాకే ఇంత తెలివి ఉంది. అమెరికాలో చదువుకున్న అని చెప్పుకుంటున్న నీకు తెలివి ఏమైంది? నల్గొండలో మీ బంధువులు లేరా? నల్గొండపై ఎందుకు కక్ష కట్టారు? కేటీఆర్‌ను చూస్తే చాలా కోపం వస్తుంది. మూసీ వల్ల కలిగే ఇబ్బంది తెలుసుకుంటే జర్నలిస్టులు వెళ్లి కేసీఆర్‌ను కొడుతారు" అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు.

## ఎవ్వరినీ వదలను.. ఆ ప్రచారం చేసింది బీఆర్ఎస్ నేతలే..

తమ్ముడిగా మంత్రి సురేఖకు కండువా కప్పానని, దాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుగా ప్రచారం చేశారని రఘునందన్ మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తమ పార్టీ నేతలను కంట్రోల్ చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెట్టి కోర్టుకు ఈడుస్తానని హెచ్చరించారు. హైదరాబాద్ భాజపా కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ రఘునందర్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.."తల్లి, అక్క, చెల్లి మధ్య ఉండే సంబంధంపైనా బీఆర్ఎస్ సోషల్ మీడియా సంస్కారహీనంగా పోస్టులు పెట్టింది. ఒక తమ్ముడిగా మంత్రి సురేఖను అడిగి మరీ నూలు పోగు దండ వేశా. అలాంటి దండను ప్రధాని మోదీ వచ్చినప్పుడూ వేశా. దీనిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసింది. అక్కకు జరిగిన అవమానానికి తమ్ముడిగా తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా. దీనిపై పోస్టులు పెట్టిన వారిని ఒక లాయర్‌గా కోర్టుకు ఈడుస్తా. పోస్టు పెట్టిన అకౌంట్ డీపీలో హరీశ్ రావు, కేసీఆర్ ఫొటో ఉంది. ఆ పార్టీ నేతలకు సోషల్ మీడియా మీద నియంత్రణ లేదా?. తప్పుడు ప్రచారం చేసిన వాళ్లు మీ వాళ్లు అయితే తీసుకొచ్చి పోలీసులకి అప్పగించండి. మీకు సంబంధం లేని, మీరు జీతం ఇవ్వని వ్యక్తులు అయితే ఫిర్యాదు చేయండి. ట్రోలింగ్ చేసిన వారి వివరాలు సేకరించి ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశా. మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా సురేఖ అక్క వస్తే చేనేత సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లాలని నూలు పోగు దండ అడిగి వేశా. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వచ్చి నాకు శాలువా కప్పారు. ఇంత సంస్కారహీనంగా, సభ్యత లేకుండా మాట్లాడతారని అనుకోలేదు. కేటీఆర్, హరీశ్ రావు దీనిపై స్పందించి సోషల్ మీడియాను కంట్రోల్ చేసి క్షమాపణ చెప్పాలి. హరీశ్ రావు తన ఫొటోలు వాడుకుని తప్పుడు ప్రచారం చేశారని అనుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. వ్యక్తుల వ్యక్తిత్వ హననం చేయడం మంచిది కాదు. మహిళల మీద ఆ పార్టీకి గౌరవం లేదు. తెలంగాణ తొలి కేబినెట్‌లో మహిళలకు బీఆర్ఎస్ చోటే ఇవ్వలేదు. వేలాది మంది సమక్షంలో జరిగిన కార్యక్రమాన్ని బూతద్దంలో చూపించి విమర్శలు చేసే వారిని చూస్తే బాధనిపిస్తోంది. నా వల్ల అక్క సురేఖకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నా" అని అన్నారు.



# జిల్లాలో సెంట్రోల్ డ్రగ్ స్టోర్ పనులను వేగవంతం చేయాలి

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** జిల్లాలో ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలో చేపట్టిన మందుల నిల్వ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మందుల నిల్వ కేంద్రం హైదరాబాద్ నుండి వచ్చిన మందులను నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. మందుల నిల్వ కేంద్రం నుండి మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూరు లలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆర్యోగ కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతకు ముందు ఆదిలాబాద్ జిల్లా నుండి మందులు సరఫరా జరిగేదని, ప్రజల సౌకర్యార్థం స్థానికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన ఉత్సవాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల హవా



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని, యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలను గెలుచుకోవడం ఎంతో హర్షనీయమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రాజెక్టులు సాంకేతికతను నవ సమాజ శ్రేయస్సుకు వినియోగపడేలా రూపొందించడం గర్వనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులకు అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా యన్. శ్రీనివాసరావు, డా కె. అమిత్ బింధాజ్, డా జె. రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు:** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ హారిక రెడ్డి తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినీలు,విద్యార్థినిలు కలిసి బతుకమ్మలను పేర్చి పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో, దాండియా నృత్యాలతో సందడిగా జరుపుకున్నారు. అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పూలని దేవతగా కొలిచే సంస్కృతి ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని ప్రతి ఇంట ఆడపడుచులు బతుకమ్మను అందంగా పేర్చేందుకు తాపత్రయపడతారని తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను కొలిచి సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హారిక రెడ్డి,అకాడమిక్ ఇంచార్జి వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం, అన్వేష్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, ఇంద్రాణి, రాహుల్ రాజ్, రాజ్ కుమార్, రూపా దేవి,శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతా రెడ్డి,ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, నవీన్, సాయి కళ్యాణ్,రజిత, శ్రీనివాస్, హర్షవర్ధన్, సంధ్య, సౌమ్య, అఖిల,స్వప్న, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారికి అందించి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్లో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రోగ్రామ్ అధికారి డా, అనిత, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర సమయాలు, గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో అవసరమైన రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా శరీరంలో నూతన రక్తం పెంపొంది మరింత ఆరోగ్యంగా ఉంటారని, రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ– మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి మరింత మంది ప్రాణాలు కాపాడుతూ ప్రజా సంక్షేమంలో ముందుండాలని తెలిపారు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం మరింత మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని 75 యూనిట్లు అందించడం అభినందనీయమని, ప్రజా సంక్షేమంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంతో దానం చేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రామ్ అధికారి డా, ప్రసాద్, బెల్లంపల్లి ఉప వైద్యాధికారి డా, సుధాకర్ నాయక్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, వాలేటి శ్రీనివాస్రావు, గోనె శ్యాంసుందర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, ఎడ్ల కిషన్, శంకర్ వర్మ, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ అక్రమాలపై విచారణకు ఆదేశం

## -ప్రజాధనం ధుర్వినియోగం చేస్తే ఎవరినీ వదిలిపెట్టం

## -రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు అప్పగిస్తే ఆ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా ఎగవేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఏ ఏ సంవత్సరం నుంచి ఎంత మంది రైస్ మిల్లర్ల నుంచి ఎంత సిఎంఆర్ రావాల్సి ఉందని కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ మొత్తం అక్రమాలపై మిల్లర్లు, అధికారుల పాత్రపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు.

# సెయింట్ మేరీస్ స్కూల్ లో బతుకమ్మ సంబురాలు




**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు:**హసన్ పర్తి మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ, దసరా సంబురా లను విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి ఘనంగా జరుపుకున్నారు. పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థినిలు వివిధ రకాల పూలను సేకరించి, రంగురంగులతో బతుకమ్మలను స్వయంగా పేర్చారు. చిన్న పిల్లలు సైతం రంగురంగుల దుస్తులను ధరించి కోలాటాలతో పాఠశాలలో పండుగ వాతావరణం సృష్టించారు. రెండు గంటల పాటు బతుకమ్మ పాటలతో విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ, సంస్కృతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి బతుకమ్మ సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ మహిళలకు ఎంతో గౌరవ ప్రతిష్టలను తీసుకొచ్చే బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులపాటు జరుపుకొని ఆనందాలను పంచుకోవాలని సూచించాడు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసి, రావణావధ దహన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం కల్పనా రెడ్డి ,గడ్డం వెంకటేశ్వర్లు, గంజి బద్రి నారాయణరెడ్డి, ఎలుక రాజు సధానందం, పాఠశాల బృందం విజయ రాణి, అంజద్, రవి నాయర్, భయ్యా సదానందం, ప్రత్యూష, విజిత, అనురాధ, సంధ్యారాణి, రజని, కీర్తన, స్వప్న, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన మీడియా పాయింట్ ప్రతినిధులు



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు:** నూతనంగా ఏర్పడిన హసన్ పర్తి మీడియా పాయింట్ ప్రతినిధులు శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీకై వచ్చిన కలెక్టర్ ను మీడియా పాయింటు ప్రతినిధుల బృందం కలిసి గ్రామంలోని సమస్యలను, విలేకరుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుక రాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గోలే రవీందర్, ఉపాధ్యక్షుడు నద్దునూరి బాబు, కోశాధికారి తాళ్లపల్లి సాయికుమార్, వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ కందుకూరి సంజీవ్, కమిటీ సభ్యులు కనుకుంట్ల సతీష్, గడ్డం సంపత్ లతోపాటు వేల్పుల ఓదెలు, చిరంజీవి లో ఉన్నారు.



# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

## - రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పురపాలక శాఖ కార్యదర్శి దాన కిషోర్, పౌరసరఫరాల కమీషనర్ డిఎస్ చౌహన్, విద్యుత్ నిర్వహణ కార్యదర్శి అరవింద్ కుమార్, ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులతో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, ఉడా ఏర్పాటు, అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన, 2 పడక గదుల ఇండ్ల కేటాయింపు, భారీ వర్షాల వలన దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు, చెరువుల మరమ్మత్తు పనులు, ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, పథకాల అమలుపై అధికార యంత్రాంగం సమన్వయంతో కృషిచేసి అర్హత గల లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామాలలో తెలంగాణ డిజిటల్ ఫ్యామిలీ కార్డుల సర్వేను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని సర్వే చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం చేపట్టిన ఎల్ఆర్ఎస్ పథకం క్రింద జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో 55 వేల 392 దరఖాస్తులు వచ్చాయని, 1 వేయి 74 దరఖాస్తులు తిరస్కరించగా 2 వేల 230 దరఖాస్తుల సంబంధిత భూములు నిషేధిత ప్రాంతాలలో ఉన్నాయని, 987 దరఖాస్తులను పరిష్కరించి ఆమోదించడం జరిగిందని తెలిపారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరి ధాన్యం కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించినందున, సన్న రకం వడ్లు, దొడ్డు రకం వడ్లు కొనుగోలు కొరకు వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమం కొరకు మంచిర్యాల డివిజను రాజస్వ మండల అధికారి వి రాములు, బెల్లంపల్లి డివిజన్ కు రాజస్వ మండల అధికారి హరికృష్ణ, చెన్నూరు డివిజన్ కు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లను నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, సమర్థవంతమైన సర్వే కొరకు ఏర్పాటు చేసిన బృందాల సభ్యులకు తగు శిక్షణ అందించి ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## - మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి




తెలంగాణ ముచ్చట్లు, మందమర్రి: మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టి, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, పగలు, రాత్రి వేళల్లో వీధుల్లో గస్తి ఏర్పాటు చేస్తున్నామని, అయినప్పటికీ ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దసరా సెలవులు దృష్ట్యా దొంగతనాలు, సీసీ కెమెరాలు మీద ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామాలలోని, పట్టణాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరమని, కొత్త వారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పిల్లలకి సెలవులు ఉండడంతో చాలామంది ప్రయాణాలు చేస్తారని, ఇదే అదునుగా భావించి దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారన్నారు. సెలవులు విహారయాత్రలు, తీర్థయాత్రలు, ఊర్లకు వెళ్లేవారు, అప్రమత్తంగా ఉంటూ, ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊర్లోకి వెళ్లేవారు ఇంటిని గమనించమని ఇరుగుపొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి, వెళ్లాలన్నారు. సర్కిల్ పరిధిలో నేను సైతం, కమ్యూనిటీ అనే కార్యక్రమాలతో ప్రజలు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మరికొంత మంది కమ్యూనిటీ సీసీ కెమెరాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, సీసీ కెమెరాలతో ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు. ప్రజలు తమ కాలనీలు, ఇల్లు, పరిసరాలు, షాపింగ్ మాల్ లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, అదేవిధంగా బయట గేటు కి తాళం వేయకపోవడం మంచిదని తెలిపారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. తాళం చెవిని ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లో పెట్టకూడదన్నారు. అనుమానాస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదని, అపార్ట్మెంట్లలో, కాలనీలలో నమ్మకమైన సెక్యూరిటీగార్డులను, వాచ్మెన్ లను నియమించుకోవాలని సూచించారు. దొంగలు పగటివేళల్లో కాలనీలలో చిరు వ్యాపారాలా, సేల్స్ రిప్రజెంటేటివ్ లా, అడ్రస్ కోసం వెతుకుతున్న వారిలా పర్యటిస్తూ, రెక్కీ నిర్వహిస్తారని, అనుమానాస్పద వ్యక్తులు ఉంటే స్థానిక పెట్రోలింగ్ పోలీసులకు లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇంట్లో బంగారం నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవడం శ్రేయస్కరమని, ఎక్కువ రోజులు ఊర్లోకి వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకపోవడం మంచిదని తెలిపారు. వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కల్ని కట్టేయాలని, ఇంట్లో ఎటువంటి శబ్దం వినిపించిన వెంటనే అప్రమత్తం కావాలని, అలసత్వం ప్రదర్శించ వద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని, ఎవరైనా కొత్త వాళ్ళు వస్తే ఆరా తీయడం, వారి ఫోన్ నెంబర్లు, వివరాలు సేకరించాలని, దీనితో చోరీలు జరిగే అవకాశాలు నివారించవచ్చునని తెలిపారు. కాలనీవాసులు కమిటీలు వేసుకొని, వాచ్మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి సూచించారు. గస్తి ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని, పోలీస్ స్టేషన్ నెంబరు, వీధుల్లో వచ్చే బ్లూ కోర్టు సిబ్బంది, పెట్రో కార్ పోలీస్ సిబ్బంది నెంబర్లు దగ్గర ఉంచుకోవడం మంచిదన్నారు. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమన్నారు. కాలనీలలో, గ్రామాల్లో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రకృతితో మమేముక్తమై ఉన్నాయి

## - 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్

హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :హసన్ పర్తి మండలం 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆత్మీయ అతిథులుగా గరిగే సరిత ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ పూర్వ విద్యార్థి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు శివకుమార్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలన్నీ కూడా ప్రకృతితో మమేముక్తమై ఉన్నాయని మన తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల అతిపెద్ద పండుగ బతుకమ్మ సామాజిక అనుబంధాన్ని పెంచేదిగా ఉంటుందని తొమ్మిది రోజులు మహాలయ అమావాస్య నుండి మొదలుకొని దుర్గాష్టమి వరకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క తీరుగా బతుకమ్మను రకరకాల పూలతో గోపురం పేర్చి నడుమ పసుపు ముద్దతో గౌరమ్మను చేసి ఆటపాటలతో సంబరంగా జరుపుకునే వేడుక మన బతుకమ్మ పండుగ అని చివరి రోజు సద్దుల బతుకమ్మగా పూజించి చెరువులు కాలువలు నీటి ప్రదేశాలలో ఆడి పాడి ఆరోజు చేసిన పిండి తీపి పదార్ధములను వాయనంగా ఒకరికొకరు ఇచ్చుకొని చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది. ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా వర్షపు నీటితో నిండిన చెరువులు కాలుష్యం కాకుండా అందులో నివసించే జలచరములకు హాని కలగకుండా ఈ పూల ద్వారా నీటిని శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా మన భారతీయ సనాతన ధర్మంలో భూత దయ అన్ని ప్రాణులను ఆదరించాలని భావనతో ఈ పండుగ ఉంటుందని తెలిపినారు. గరిగే సరిత మాట్లాడుతూ ఈ బతుకమ్మ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులందరూ రకరకాల పూలతో పేర్చుకు వచ్చిన బతుకమ్మలతో విద్యార్థులందరూ రకరకాల సంప్రదాయ దుస్తులతో చూడచక్కగా బతుకమ్మలు ఎంత అందంగా ఉన్నాయో అంత అందంగా ఉన్నారని ఈ బతుకమ్మ పండుగ చోళ వంశపు రాజు ధర్మాంగదుడు కాలంలో ప్రారంభమైనట్లుగా చరిత్రకారులు భావిస్తున్నారని అప్పటినుండి మన ఆడబిడ్డల పండుగగా జరుపుకుంటున్నామని శరత్



కాలంలో వచ్చే ఈ పండుగ పార్వతి దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ మాతృదేవతలకు జీవం పోయడంలా ఉంటుందని పాడిపంటలు ఇంటికి చేరి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉంటారని ఈ బతుకమ్మ పండుగ ప్రారంభం నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభమవుతాయని ఆ దేవి ఆశీస్సులు మనందరిపై ఉండాలని మన రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపినారు .పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో కృత్రిమమైన ప్లాస్టిక్ కాగితపు బతుకమ్మలు తో పండుగ నిర్వహించుకోవడం జరుగుతున్నదని ఇది పర్యావరణానికి హాని జరుగుతుందని కాబట్టి మన పాఠశాల పర్యావరణ మిత్ర పాఠశాల కనుక విద్యార్థులు అందరూ కూడా ప్రకృతిలో లభించే పూలతోటే బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆ పార్వతీ అమ్మవారి ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని తెలిపినారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు అతిథులు ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలతో ,కోలాటాలతో పాఠశాల ప్రాంగణంలో ఆడి పాడి సంబరాలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ , ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకట్, అచ్యుత్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సిహెచ్. సంధ్య, సుచిత్ర, రాధా కుమారి, సబిహా, సరిత,ప్రవళిక,దేవిక, గీత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఈ నెల 2వ తేదీ నుండి ప్రత్యేక శిబిరం 4.0

## - కలెక్టర్ కుమార్ దీపక్



తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక శిబిరం 4.0 నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సఖి కేంద్రం సిఏ శ్రీలత, సిబ్బందితో కలిసి శిబిరం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రోజు ఉదయం 10 గంటలకు కనీసం గంట సమయానికి తగ్గకుండా చేపట్టాలని తెలిపారు. నోడల్ అధికారులు సంబంధిత విభాగాల సమన్వయంతో ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టే ప్రాంతాలను గుర్తించి కార్యచరణ ప్రకారంగా పనులు చేపట్టాలని, శుభ్రతలో భాగంగా చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాలని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను మహిళలకు, ప్రజలకు తెలియజేయాలని, బాధితులకు ఆశ్రయం కల్పించి తగు న్యాయం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సఖి కేంద్రంలో బాధిత మహిళలు, యువతులు, బాలికలకు కౌన్సిలింగ్, న్యాయ, పోలీస్ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి కల్పించడం జరుగుతుందని, మహిళల సంక్షేమం సఖి కేంద్రం సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మేధా పాఠశాల కరస్పాండెంట్ పాపయ్య కు డాక్టరేట్

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా శ్రీ మేధా పాఠశాల కరస్పాండెంట్ పాపయ్య కు శనివారం న్యూఢిల్లీలో ఎంబీఆర్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది .విద్యారంగంలో విశిష్ట సేవలను అందించినందుకు గాను పాపయ్యకు డాక్టరేట్ తో ఎంబీఆర్ యూనివర్సిటీ సత్కరించింది. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ... తనకు డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# అప్పుల బాధతో చనిపోయిన కుటుంబానికి డా. లక్ష్మీ చేతుల మీదుగా ప్రభుత్వం తరుపున 7,00,000 లక్షల రూపాయల చెక్కు అందజేత

దర్శి, తెలంగాణ ముచ్చట్లు : దర్శి టౌన్ రోడ్ లోని డా. లక్ష్మీ నివాసం వద్ద దర్శి నగర పంచాయతీ పరిధి లోని శివరాజనగర్ నకు చెందిన పులి వెంకట్ రెడ్డి అనే రైతు గతం లో అప్పుల బాధతో చనిపోగా 7,00,000 లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వం తరుపున డా. లక్ష్మీ చేతుల మీదుగా పులి వెంకట్ రెడ్డి భార్య పులి సుబ్బరత్తమ్మకి మరియు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# చదువుకున్న పాఠశాలకు ఎస్పీ రూపేష్ ఔదార్యం

## - దాతల సహకారంతో 42 లక్షల చెక్కులు అందజేత
## - ప్రభుత్వ పాఠశాల బలోపేతంపై మమకారం




హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :కడు పేదరికంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించి దేశం గర్వించే విధంగా ఐపీఎస్ సాధించిన హసన్ పర్తి వాసి సంగారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న చెన్నూరి రూపేష్ శనివారం తాను చదువుకున్న స్థానిక ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ క్యాంపస్ ఆవరణలో ఉన్న కళాశాల స్థితిగతులను, బాలికల ఉన్నత పాఠశాల పరిస్థితులను, బాలుర పాఠశాల విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు రెండు గంటలసేపు పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అవసరమైన కనీస సౌకర్యాలను అడిగి తెలుసుకున్నాడు. పాఠశాలలో డిజిటల్ లైబ్రరీ, జూనియర్ కళాశాలపై సెమినార్ హాల్, ఇతర అవసరాలను తీర్చుటకు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. సంగారెడ్డిలో వందల మందికి ఉపాధి కల్పిస్తున్న ఫ్యాక్టరీల అధినేత సత్యనారాయణ, వినోద్ లు పాఠశాల అవసరానికి 25 లక్షల చెక్కులను కలెక్టర్ ద్వారా పాఠశాల ప్రిన్సిపాల్ లకు అందజేశాడు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో తయారు చేయబడిన సుమారు 7 లక్షల విలువ గల స్టడీ మెటీరియల్ రూపేష్ పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమని అన్నారు. విద్యార్థులు వాటిని ఉపయోగించుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని, తద్వారా దాతలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో అవసరమైన అభివృద్ధి చేయుటకు అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైనందున తమ ద్వారా 10 లక్షల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీల అధినేతలైన సత్యనారాయణను, ఉదయ్ లను పాఠశాల సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించుకున్నారు. తరువాత సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరము మంచి మార్కులతో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి 50 వేల రూపాయలను బహుమతిగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో తాను చదువుకున్న పాఠశాలను మరువకుండా, దాని అభివృద్ధిని భుజస్కందాలపై వేసుకొని ముందుకు వచ్చిన ఎస్పీ రూపేష్ ను పాఠశాల సిబ్బంది, కళాశాల సిబ్బంది, స్థానిక పోలీస్ యువకులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామ్ నరసింహ చారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, బాలుర స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సుమా దేవి, స్థానిక నాయకులు విద్యాసాగర్, ఆకుతోట రాంబాబు, చెన్నూరి రవి, శీలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం





మచిలీపట్నంలోని హైవే పక్కన మాసారం మెట్టు దగ్గర నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని మొక్కలను నాటి వాతావరణాన్ని కాపాడాలని పరిసరాలు పరిశుభ్రత పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వం విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా చదువు సాగించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును అడిగి విద్యార్డులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు..


# మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత .. మంత్రి కొల్లు రవీంద్ర





మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు :స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత అవశ్యకతను తెలియజేస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గం మాచవరం రైస్ మిల్ దగ్గర మంగళవారం మధ్యాహ్నం రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై అవగాహన కలిగించేందుకు వారు సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో జిల్లావ్యాప్తంగా స్వచ్ఛతాహి సేవ 2024పై కొన్ని రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 30 ఏళ్ల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు. అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యావరణ పరిరక్షణకు 2014 నుంచి దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం అమలులో భాగంగా మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల సరిహద్దు ప్రాంతంలో మొక్కలు నాటి సుందరీకరణ పనుల కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈ క్రమంలో రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటి ప్రకృతిని సంరక్షించాలని, ప్రతి ఒక్కరూ అన్ని గ్రామాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని మంత్రి కోరారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ప్రజల ఆలోచన విధానంలో మార్పులు తీసుకొస్తోందని, గృహాలు, కార్యాలయాలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసుకుంటున్నారన్నారు. ప్రధానమంత్రి నిర్ణయాలకు అనుగుణంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా స్వచ్ఛభారత్ ను పొందగలమని ఆశించారు. జాతీయ రహదారి నుంచి పోర్టు అనుసంధానం రహదారి, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ హైవే అధికారులకు సూచించారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణం సమతుల్యత బాగున్నప్పుడు సకాలంలో వర్షాలు కురిసి మానవ మనుగడ సుసంపన్నంగా ఉంటుందని, ప్లాస్టిక్ వినియోగాన్ని స్వచ్ఛందంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పులు రావాలని కోరారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అవగాహనపై ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖ, వ్యర్థాల నుంచి కళాకృతుల తయారీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు, ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ చీఫ్ఇంజినీర్ రాకేష్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యం, కూటమి నాయకులు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట టౌన్, తెలంగాణ ముచ్చట్లు అక్టోబర్ 1: పట్టణానికి చెందిన తాళ్లూరి గోపాలకృష్ణ ఇటీవలే జగ్గయ్యపేట హైవే వద్ద ప్రమాదానికి గురై హైదరాబాద్ వెల్ క్రైండ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న బాధితుడిని స్థానిక ఎంఎల్ఏ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి డాక్టర్లను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వారితో పాటు వారి సోదరులు సాయి ప్రసాద్, చిన్నబాబు పరామర్శించడం జరిగింది.

# శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్ 3వ తేదీ నుండి దసరా నవరాత్రి మహోత్సవాలు

## -దేవస్థానం నూతన ఈవో కందుల వేణుగోపాలరావు



గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థాన నూతన ఈవో కందులు వేణుగోపాలరావు ఓ ప్రకటనలో మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి దసరా నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయి అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారు, అన్న వార్త కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చెసారు. గుడివాడ పట్టణంలో ఎంతో విశిష్టత కలిగిన శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం నూతన ఈవో కొందరు వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ ఏడాది ఉత్సవాలకు దేవాదాయ శాఖ ఎటువంటి కమిటీలు నియమించకపోవడంతో దేవాదాయ శాఖ పర్యవేక్షణలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈవో వేణుగోపాలరావు వెల్లడించారు. దేవాదాయ శాఖ ఉత్సవ కమిటీ నియమించినట్లయితే వారి సహకారంతో దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఉత్సవాల నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. కమిటీ నియమించకపోవడంతో దాతలు మరియు భక్తుల సహకారంతో శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని ఈవో గోపాలరావు తెలియజేశారు.

# గవర్నర్ లుగా సనకా సుబ్బారావు,లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక






గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : 2024లో జరిగిన వాకర్స్ అంతర్జాతీయ ఎన్నికల్లో నూతనంగా ఏర్పడిన కృష్ణా జిల్లా 2025 సంవత్సరానికి సారధులు గవర్నర్ గా వాకర్ సనకా సుబ్బారావు, గవర్నర్ ఎలక్ట్గావాకర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అంతర్జాతీయ సెక్రటరీ జనరల్ ఐజాక్ నిన్న విజయవాడ లో జరిగిన 159వ అంతర్జాతీయ వాకర్స్ కౌన్సిల్ మీటింగ్ లో ప్రకటించి ఇరువురు గుడివాడ క్లబ్స్ నుండి ఎన్నక అవ్వడానికి కారణం వాకర్స్ మూవ్మెంట్ గుడివాడ లో ప్రగతి ఫథంలో ఉందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు మురళి మోహనరావు, మాజీ అధ్యక్షులు తొండెపు హనుమంతరావు, చెలికాని సీతారామయ్య, కృష్ణకుమారి ఎలక్ట్ అధ్యక్షులు ప్రభావతి, రవిరాజు,ఉపాధ్యక్షులు సుబ్బారావు,గవర్నర్ రామకృష్ణ ను సత్కరించారు. నూతన జిల్లా లోని క్లబ్స్ అన్నింటిని మీరు చైతన్య పరచి అభివృద్ధి, ప్రగతి లో మీ కృషి నిరూపించి ఈ జిల్లా కు అంతర్జాతీయ గుర్తింపు, ఇతర జిల్లా కన్నా ముందు నిలపాలని కోరారు. మా గుడివాడ కు తొలి అవకాశం కల్పించిన అంతర్జాతీయ, జిల్లా వాకర్స్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసి సోదరులూ కొత్త జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తామని, సభాముఖంగా తెలియజేసారు. వీరికి మాజీ గవర్నర్ లు పర్వాతనేని చంద్రశేఖర్ రావు, యం.ఆర్ ప్రసాద్, తెలియజేసారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
బుధవారం 2-10-2024


# ఆర్టీసీలో మొదలైన దసరా సందడి

## -6,100 ప్రత్యేక బస్సులను సిద్ధం
## -4వ తేది నుంచి 20వ తేదీ వరకు అందుబాటులో ప్రత్యేక బస్సులు అన్నింతిలో సాధారణ ఛార్జీలే వసూలు




గుడివాడ,తెలంగాణ ముచ్చట్లు : దసరాకు సొంతూళ్లకు వచ్చి వెళ్లే వారి కోసం ఏపీఎస్ ఆర్టీసీ ఆదనంగా 6,100 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాల నుంచి మన రాష్ట్రా నికి వచ్చేవాళ్లు, రాష్ట్రంలో ఓ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే వారి రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంది. పండగకు వచ్చే వారి కోసం ఈ నెల4వ తేదీ నుంచి 11 వరకు 3040 బస్సులు, తిరుగు ప్రయాణ మయ్యే వారికి ఈ నెల 12 నుంచి 20 వరకు 3,060 బస్సులు నడపనున్నారు. హైదరాబాద్ నుంచి 900, బెంగళూరు నుంచి 275, చెన్నై నుంచి 65 బస్సులు రాష్ట్రానికి రాకపో కలు సాగించనున్నాయి. విజయవాడ నుంచి 400, విశాఖ నుంచి 1320, రాజమహేంద్ర వరం నుంచి 200, ఇతర జిల్లాల నుంచి 730 బస్సులను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నడిపేలా ఏర్పాటులు చేశారు.

**ప్రారంభమైన టికెట్ బుకింగ్...**

ప్రత్యేక బస్సులు అన్నింటిలోనూ సాధారణ ఛార్జీలే వసూలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాకపోకలకు కలిపి ఒకేసారి ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే.. ఛార్జీలో 10 శాతం రాయితీ అమలు చేస్తున్నారు. ప్రత్యేక బస్సుల్లో రిజర్వేషన్ బుకింగ్ ఇప్ప టికే ప్రారంభమైందని, ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా పర్యవేక్షణకు హైదరాబాద్ తో పాటు, అన్ని ముఖ్యకేంద్రాల్లో అధికా రులు, సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఏదైనా రూట్లలో ప్రయాణికుల రద్దీ పెరిగితే, వెంటనే మరిన్ని సర్వీసులు పెంచుతామని వెల్లడించారు.

# నూతన మద్యం విధానం ఖరారు

## -నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ
## -11న లాటరీ.....12 నుంచి కొత్త దుకాణాలు ప్రారంభం
## -3,396 షాపుల ఏర్పాటుకు నోటిఫికేషన్




అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : అర్ధరాత్రి ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన నగరాల్లో 12 ప్రీమియం స్టోర్లు ఏర్పాటు చేయనున్నారు. తొలుత రిటైల్ వ్యాపారం ప్రైవేటుకు అప్పగించేలా ఆర్డినెన్సు తెచ్చారు. గీత కార్మికులకు దుకాణాలపై త్వరలో నూతన పాలసీ అమలులోకి రానుంది.

**ముఖ్యమైన తేదీలు....** దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం:మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ....తుది గడువు: అక్టోబరు 9 తేదీ. అక్టోబర్ 11న లాటరీ తీసి లైసెన్సులు ఖరారు చేసేది. లైసెన్సులు దక్కించుకున్న వారు అక్టోబర్ 12వ తేదీన దుకాణాలు ప్రారంభించే తేదీ.

**లైసెన్సు రుసుముల శ్లాబుల వివరాలు**

10 వేల లోపు జనాభా ఉంటే రూ.50లక్షలు.10 వేల నుంచి 50 వేల వరకు రూ.55లక్షలు. 50,001వేల నుంచి 5లక్షల వరకు జనాభా ఉంటే రూ. 65లక్షలు....5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 85లక్షలు. రాష్ట్రంలో రెండేళ్ల కాల పరిమితితో నూతన మద్యం విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ ఏడాది అక్టోబరు 12 నుంచి 2026 సెప్టెంబరు 30 వరకూ ఈ విధానం అమల్లో ఉంటుంది. మొత్తం 3,306 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి సోమవారం అర్ధరాత్రి తర్వాత నోటిఫికేషన్ను విడుదల చేసింది. మంగళవారం ఉదయం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించనుంది. ఆఫ్లైన్ లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చు. ఒక్కో దానికి రూ.2 లక్షలు చొప్పన నాన్ రిఫండబుల్ రుసుము చెల్లించాలి. డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా లేదా బ్యాంకు చలానా ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించాలి. డీడీ తీసుకుని నేరుగా ఎక్సైజ్ స్టేషన్లలో అందించాలి. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో లాటరీ తీసి, లైసెన్సులు కేటాయించనున్నారు. ఈ నెల 11వ తేదీన ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి లైసెన్సుదారులు కొత్త దుకాణాలు ప్రారంభించు కోవచ్చు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరే జస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్బీసీఎల్) నడుపుతున్న ప్రభుత్వ మద్యం దుకాణాల విధానం గడువు సోమవారంతో ముగిసిపో యింది. ఈ నేపథ్యంలో కొత్త విధానం అమల్లోకి వచ్చేంత వరకూ ప్రస్తుతమున్న ప్రభుత్వ దుకాణాలే యధాతథంగా కొనసాగనున్నాయి.ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కూమార్ మీనా ఐదు వేర్వేరు ఉత్త. ర్వులు జారీ చేశారు.

# భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి






ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు : భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియా తో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ఆర్జీల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించి తగు సూచనలు ఆదేశాలు జారిచేశారు. భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అర్జీల రీ ఓపెన్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో జరుగుచున్న భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సంధర్భంగా కలెక్టర్ ఫ్రీ హెూల్డింగ్ కు సంబంధించి జిల్లాలోని పరిస్థితిని పురోగతిని వివరించారు.

# అలిపిరి నుంచి నడక మార్గంలో తిరుమలకు డిప్యూటీ సీఎం పవన్



తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు : ప్రాయశ్చిత్త దీక్ష విరమించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తిరుమలకు బయల్దేరారు. అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసిన అనంతరం కాలినడకన తిరుమలకు పయనమయ్యారు. పవన్ రాకతో కూటమి నేతలు, జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. దీంతో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం పవన్ కల్యాణ్.. శ్రీవారిని దర్శించుకుని ప్రాయశ్చిత్త దీక్ష విరమిస్తారు. అనంతరం అన్న ప్రసాద కేంద్రాన్ని పరిశీలించనున్నారు. పవన్ కల్యాణ్ దీక్ష విరమణ నేపథ్యంలో 30న రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో దీపాలు వెలిగించారు. అక్టోబర్ 1న 'ఓం నమో నారాయణాయ' అనే మంత్రాన్ని ఆలయాలు, యోగ కేంద్రాల్లో పఠించాలని పార్టీ శ్రేణులకు జనసేన అధిష్ఠానం సూచించింది. 2న నగర సంకీర్తన, 3న ఆలయాల్లో భజన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చింది.

# మీ అత్యాశే సైబర్ నేరగాళ్ల ఆయుధం

## - అత్యాశకు పోవద్దు సైబర్ కేటుగాళ్ల వలలో పడి మోసపోవద్దు
## - డబ్బులు ఎవ్వరికీ ఊరికేరావు - మీ కష్టార్జితం సైబర్ నేరస్థుల పాలు చేయవద్దు
## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## - జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

బాపట్ల,తెలంగాణ ముచ్చట్లు : డబ్బులు ఎవ్వరికీ ఊరికేరావు – మీ కష్టార్జితం సైబర్ నేరస్థుల పాలు చేయవద్దు, అపరిచిత వెబ్ సైట్స్, ఫైల్స్ క్లిక్ చెయ్యవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలగురించిఎస్పీ మంగళ వారం ప్రజలకు వివరించారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు గురించి అవగాహన కలిగి ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చునన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయడం ద్వారా (లేదా) https://cybercrime.gov.in అను వెబ్ సైట్స్ ద్వారా పిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సొమ్ము చాలా వరకు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. కొత్త వ్యకులు, నంబర్ల నుండి వచ్చే వెబ్ సైట్స్ లింకులు, ఏపీకే ఫైల్స్ తెరవవద్దన్నారు. వేలల్లో పెట్టుబడులు, లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మవద్దని సూచించారు. ఇటీవల www.iasindia88.comవంటిఅనేక ias india అను వెబ్ సైట్స్లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోయినట్లు సైబర్ పోర్టల్ ద్వారా పిర్యాదులు వచ్చాయన్నారు. వీరు మొదట ఉచితంగా చిన్న చిన్న టాస్క్ లు నిర్వహించి గెలిచిన సొమ్ము ఖాతాలలో జమ చేస్తారని, ఆ తరువాత తక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుబడి పెట్టించి రెండింతలు/మూడింతలు అధికఆదాయం ఇచ్చి ఆశచూపుతారన్నారు. సైబర్ నేరగాళ్ల మాయలో పడి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినపుడువాటిని ఇవ్వ కుండా మోసం చేస్తారని పేర్కొన్నారు. ప్రతి వారంలో ఒకరోజు (లేదా)గురువారం నాడు మాత్రమే అకౌంట్ లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకోవాలని నిబంధన విధిస్తారన్నారు. అప్పటి వరకు వివిధ కారణాలు చెబుతు అధిక మొత్తంలో డబ్బులు పెట్టుబడిగా పెట్టించి సైబర్ నేరగాళ్ల వెబ్సైట్ లో వున్న అకౌంట్ లో ఆ డబ్బులుఅధికం అవుతున్న ట్లు చూపుతారా న్నారు. తీరా డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకొనే రోజు వచ్చేసరికి మీబ్యాంకు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ అవ్వవని,అవి కేవలం వారి సైట్ లో కనిపించే డబ్బు లు మాత్రమేనని తెలిపారు. మోస పోయామని గ్రహించే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుంద న్నారు. ఎదుటి వారి అమాయకత్వా న్ని, అత్యాసని సైబర్ నేరగాళ్ల ఆయుధంగా మారుతుందని, అత్యాశకు పోయి సైబర్ కేటుగాళ్ల వలలో పడవద్దని తెలిపారు. డబ్బులు ఎవ్వరికీ ఊరికేరావని, మీ కష్టార్జితం సైబర్ నేరస్థుల పాలు చేయవద్దని సూచించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకొని, సైబర్ కేటుగాళ్ళతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

# పెన్షన్లను పంపిణీ చేసిన ఎంపీ



అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : అనంతపురం అర్బన్ నియోజకవర్గం 12వ డివిజన్ సున్నపుగెరిలోని శ్రీ రామస్వామి దేవాలయంను సందర్శించిన అనంతరం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటి అయిన ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ పాల్గొని, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, డిఆర్డిఏ పిడి, ఏపీడి మరియు స్థానిక డివిజన్ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

కందుకూరు,తెలంగాణ ముచ్చట్లు : కందుకూరు మండలం లోని మాపాడు మాచవరం గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా, వి రాము మాట్లాడు తూ వ్యవసాయ శాఖ మరియు అనుబంధ సాఖలన్నింటిని ఒకే చోటికి తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని తెలియజేసారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ మాట్లాడుతూ పి ఎ సి ఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను బలోపేతం చేసేందుకు రాబోయే రోజుల్లో గ్రామాలలో ఎరువులను సరఫరా చేస్తారని తెలియజేసారు, పంట వేసిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఈ పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని కోరారు, తద్వారా రాబోయే రోజుల్లో పంట నష్టపోయిన, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్,మరియు కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ధాన్యాన్ని అమ్ముకోవచ్చు అని తెలియజేసారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# ఆదర్శ పాఠశాల లో చేతి వ్రాత పై వ్యాచ రచన పోటీలు



దుత్తలూరు,తెలంగాణ ముచ్చట్లు : దుత్తలూరు ఆదర్శ పాఠశాలలో గత పన్నెండు రోజులుగా చేతి వ్రాత పై విద్యార్ధులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ అనంతరం విద్యార్ధులకు వ్రాత పరీక్ష నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. అనంతరం హాండ్ రైటింగ్ ట్రైనర్ రవికుమార్ కు పాఠశాల ప్రిన్స్ పల్ సైమన్ రావు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డీ ప్రభాకర్ రెడ్డి దంపతులను కలసిన చెంచల బాబు యాదవ్



దుత్తలూరునెల్లూరు,తెలంగాణ ముచ్చట్లు : నెల్లూరు పట్టణంలోని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసము నందు మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ,టీడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోన్నెబోయిన చెంచల బాబు యాదవ్,పార్లమెంట్ ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మరియు కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి లను గౌరవ పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీకుర్తి. రవీంద్రబాబు,మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ మాజీ జెడ్పిటిసి కలివెల జ్యోతి చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుని సస్పెన్షన్

కారంపూడి, తెలంగాణ ముచ్చట్లు : కారంపూడి బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని గౌరవ కలెక్టర్ పల్నాడు జిల్లా వారు పీఎంపోషణ డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజనపథకం నిర్వహణలో విధులలో అలసత్వం ప్రదర్శించినందులకు గాను సస్పెండ్ చేయడం జరిగింది.

# సహకార బ్యాంక్ ఆవరణంలో మెక్కలు నాటిన జిల్లా అధికారులు



సింగరాయ కొండ, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారుల ఆద్వర్యంలో స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా బ్యాంక్ హెడ్ ఆఫీస్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జాయింట్ కలెక్టర్,అఫిషియల్ పర్సన్ ఇంచార్జీ రోణంకి గోపాల కృష్ణ,ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఈదా కోటి రెడ్డి,నాబార్డ్ డిడిఎం జె.రవికుమార్, అప్కాబ్ నోడల్ అధికారి కె.శ్రీనివాస్ మ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై ఫైర్ అయిన పల్లెపాటి శ్రీనివాసరావు

తిరువూరు, తెలంగాణ ముచ్చట్లు : తిరు వూరు శాసనసభ్యులు కొలకపూడి శ్రీనివాసరావు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ కార్యకర్తల సమావేశంలో తను ఎమ్మెల్యేగా గెలిచిన ధర్మిల లక్షలాది రూపాయలను వెచ్చించి రైతులకు ఉపయోగపడే విధంగా కాలువలలో పేరుకుపోయిన తూడును తొలగించి మరమ్మత్తులు చేయించినట్లు దానికి గాను నిన్న ఆయన ఏర్పాటు చేసుకున్న తన కార్యకర్తల సమావేశానికి ఏ ఒక్క రైతు కూడా రాలేదనే టటువంటి కక్షతో నేను రైతులకు నా సొంత డబ్బులను వెచ్చించి ఎంతో చేస్తే కనీసం ఎవరూ రాలేదని కుక్కల కైనా విశ్వాసం ఉంటుంది కానీ రైతులకు విశ్వాసం ఉండదని పరుసముగా, అతి దారుణంగా మాట్లాడటం జరిగింది.

# 99రూ.లు కొట్టు గొర్రె పొట్టేలు పట్టు

## - ముప్పారం,నారాయణగిరి గ్రామ ప్రజలకు బంపర్ ఆఫర్
## - కొత్తవాడ ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో క్రేజీ ఆఫర్




ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు: దసరా పండుగ సందర్భముగా మండలంలోని ముప్పారం-నారాయణ గిరి గ్రామాలకు చెందిన కొత్తవాడ ఛాలెంజ్ యూత్ క్రేజీ ఆఫర్ ప్రకటించింది. 99రూ.లు కొట్టు గొర్రె పొట్టేలు పట్టు లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భముగా గ్రామంలో బంపర్ ఆఫర్ పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసింది. నిర్వాహకులలో ఒకరైన



అఖిల్ మాట్లాడుతూ ఆసక్తి కలవారు 99రూ.లు కట్టి కూపన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. విజేతలను దసరా పండుగకి ఒక రోజు ముందు అనగా ఈ నెల 11న డ్రా తీయనున్నట్లు ప్రకటించారు. మొదటి బహుమతిగా గొర్రె పొట్టేలు(10కేజీల),రెండవ బహుమతిగా 2 ఫుల్ బాటిల్స్(100 పేపర్),మూడవ బహుమతిగా కింగ్ ఫిషర్ బీర్ల పెట్టె(12బీర్లు) ఒక నాటుకోడి ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆశావహులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డ్రెయిన్ల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

## - ముంపు సమస్య శాశ్వత పరిష్కారంలో భాగంగా చర్యలు
## - రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతిపై ప్రతి నెలా సమావేశాలు
## - విజయవాడ అర్బన్ పరిధిలో ఈ నెల 3, 4 తేదీల్లో ఉమ్మడి తనిఖీల నిర్వహణ- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.సృజన

ఎన్‌టీఆర్ జిల్లా,తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల వరద ముంపుతో విజయవాడ, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారని.. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని, ఇందులో భాగంగా డ్రెయిన్ల వ్యవస్థపై దృష్టిసారించామని, ఈ నెల 3, 4 తేదీల్లో ఉమ్మడి తనిఖీలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. మంగళవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర.. విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో రైల్వేతో ముడిపడిన ఇంజనీరింగ్, పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ఎస్టేట్ సెక్షన్ల అంశాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. కమిషనర్ ధ్యానచంద్ర పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివిధ అంశాలను వివరించారు. డ్రెయిన్లలో పూడికతీత, పారిశుధ్య కార్యక్రమాలతో పాటు మ్యాన్‌హోళ్ల వద్ద తేలియాడే చెత్తాచెదారం తొలగింపు, సుందరీకరణ, సీసీ అప్రోచ్, ఆర్‌వోబీ/ఆర్‌యూబీల మంజూరు, నిర్మాణం, ఆక్రమణలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. వర్షాల సమయంలో నీరు సజావుగా పారేందుకు వీలుగా డ్రెయిన్లలో పూడికను యుద్ధప్రాతిపదికన తీసేందుకు రైల్వేతో పాటు వివిధ శాఖల సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రైల్వే వంతెనల వెంట్స్ వద్ద ఉన్న అడ్డంకుల తొలగింపు, సీవరేజ్ పైపుల నిర్వహణపైనా చర్చించారు. విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, రైల్వే అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాల్సి ఉందని ఎంపీ శివనాథ్ అన్నారు. అదే విధంగా రైల్వేతో సమన్వయం అవసరమైన పనుల్లో పురోగతిపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. డీసిల్టింగ్, శానిటేషన్ తదితర పనులకు సంబంధించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) రూపొందించి, దానిప్రకారం పనులను త్వరితగతిన చేపట్టనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు ప్రధాన డ్రెయిన్లపై దృష్టిసారించామని, విజయవాడ అర్బన్ పరిధిలో రైల్వే, వీఎంసీ, ఆర్ అండ్ బీ, ఏపీసీపీడీసీఎల్, రెవెన్యూ



అధికారులతో ఈ నెల 3, 4 తేదీల్లో, రూరల్ పరిధిలో ఈ నెల 7, 8 తేదీల్లో ఉమ్మడి తనిఖీలు నిర్వహించి, డ్రెయిన్ల స్థితిగతులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రతినెలా సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాయనపాడు, కొండపల్లి, ఈలప్రోలు తదితర ప్రాంతాలకు సంబంధించి ఆర్‌వోబీల ప్రతిపాదనలను సమావేశం ముందుంచినట్లు తెలిపారు. సమస్యల సత్వర పరిష్కారంపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. సమావేశంలో నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వీఎంసీ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, తెలంగాణ ముచ్చట్లు : పత్తికొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు . అనంతరం అకాల వర్షం కారణంగా పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని, నియోజకవర్గంలో వలసలను నివారించి నియోజకవర్గ ప్రజల కు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వీలైనంత తొందరగా మంత్రాలయం రిజర్వాయర్ కం బ్రిడ్జ్ ను పూర్తి చేసి మంత్రాలయం మండల పరిధిలోని గ్రామాలకు సాగునీరు తాగునీరు అందించాలని అదేవిధంగా మంత్రాలయ నియోజకవర్గ అనేక సమస్యల గూర్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరిస్తున్న మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి





ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:కబ్జాకు గురి అవుతున్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ కోరారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ శివారులోని దేవునూర్ రోడ్డుకు వెళ్లే నల్ల కట్ట (పైపులైన్ ) సమీపంలో 427 /1 లో 0-12,428/2 లో 0-01,429 లో 2-15,445లో 0-24 పై సర్వేనంబర్లలో గలమొత్తం భూమి 3 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు కొంత భాగం కబ్జా చేసి పట్టా చేసుకున్నారని, మరికొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని, వారిని వెంటనే గుర్తించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొవాలని కోరారు. ఇట్టి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిపై సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని స్థానిక తహసిల్దారు జి సదానందం కు ఫిర్యాదు చేసారు. వెంటనే స్పందించిన తహసిల్దారు కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి దగ్గరికి వచ్చి పరిశీలించారు. ఐనప్పటికీ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని ఇప్పటి కైనా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మండల రెవెన్యూ అధికారు లు తక్షణమే స్పందించి ఇట్టి ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా దళారుల దోపిడికి గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎంఆర్ పి ఎస్ మండల నాయకుడు పుట్ట ప్రశాంత్,స్థానిక రైతులు పుట్ట చిన్న వెంకటయ్య, గంగారపు సురేష్ , పుట్ట బిక్షపతి, పుట్ట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# స్టార్ హీరోతో సినిమా రష్మిక ఇబ్బంది పడిందా?



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కెరీర్ బాలీవుడ్ లో జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోన్న సంగతి తెలిసిందే. వచ్చిన ఏ అవకాశాన్ని అమ్మడు విడిచి పెట్టడం లేదు. రానిరానీ అంటూ కొత్త చిత్రాలకు సంతకాలు మీద సంతకాలు చేస్తూనే ఉంది. అకౌంట్ కోట్ల రూపాయల పారితోషికం జమ చేస్తుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో హిందీలో మూడు , నాలుగు రెడీగా ఉన్న సంగతి తెలిసిందే. అందులో ఒకటి స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సరసన నటిస్తోన్న సికందర్. మురగదాస్ దర్శకత్వం వహిస్తోన్న హై.-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్ ఎంటర్ టైన్ మెంట్ పై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ఇందులో రష్మిక తన్నకన్నా వయసులో బాగా పెద్దవాడైన సల్మాన్ తోనే రొమాన్స్ చేస్తుంది. ఎప్పుడూ రొమాన్స్ జోలికి వేళ్ళని మురగదాస్ సైతం ఈసారి సల్మాన్ -రష్మిక మధ్య కొన్ని క్లోజ్ సన్నివేశాలు రాసినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. అయితే ఈ సినిమాతో రష్మిక కాస్త ఇబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల అకాల వర్షాల కారణంగా షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారం జరగలేదుట. సెప్టెంబర్ లో భారీ వర్షపాతం నమోద వ్వడంతో షూటింగ్ కొన్ని రోజుల పాటు పాజ్ చేసారుట. తొలి రెండు రోజులు సెట్స్ కి వెళ్లి తిరిగి వచ్చేయవల్సి వచ్చిందిట. దీంతో ఆమరుసటి ఉదయం 7 గంటలకే పనిమొదలు పెట్టాల్సి వచ్చిందిట. ఇలా ఉదాయాన్నే షూటింగ్ అనే సరికి రష్మిక అసౌకర్యానికి గురైందిట. గుర్ గావ్ లోని ఎస్ పీ ఆర్ ఎఫ్ గ్రౌండ్ లో కొన్ని సన్నివేశాలు షూట్ చేయాల్సి ఉండగా వర్షం కారణంగా గ్రౌండ్ అంతా నీట మునగడంతో ఇలాంటి పరిస్థితులు ఎదురైనట్లు యూనిట్ చెబుతుంది. ఇలా షూటింగ్ డిలే అయితే రష్మిక పూర్తి చేయాల్సిన తదుపరి సినిమాలపై ఈ ప్రభావం పడొచ్చని అంటున్నారు.

# అనుష్కను ప్రేమించిన ప్రముఖ దర్శకనిర్మాత



దర్శకనిర్మాత కరణ్ జోహార్ పెళ్లి కాని స్టిల్ బ్యాచిలర్. అయితే అతడికి పెళ్లి చేసుకోవాలనే ఆలోచన రాలేదా? ఎవరిపైనా క్రష్ అన్నదే లేదా? అంటే ఎందుకు లేదు. కరణ్ చూడటానికి ఎంత సరదాగా ఉంటాడో అంతటి సరసుడు కూడా. అతడు గతంలో అనుష్క శర్మతో కలిసి పని చేసేప్పుడు తనమీద క్రష్ అయిందట. 2016లో విడుదలైన ఏ దిల్ హై ముష్కిల్ కోసం ఆ ఇద్దరు కలిసి పని చేసారు. కరణ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించి, నిర్మించారు. ఇందులో రణబీర్ కపూర్ - ఐశ్వర్యారాయ్ బచ్చన్ కూడా నటించారు. కరణ్ -అనుష్క శర్మల బంధం గురించి ప్రపంచానికి తెలిసినప్పటికీ ఆ రొమాంటిక్ డ్రామా షూటింగ్ సమయంలో అనుష్కపై క్రష్ కలిగి ఉన్నారనేది అంతగా బయటికి తెలీదు.కరణ్ జోహార్ పాపులర్ చాట్ షో %-%కాఫీ విత్ కరణ్%-% పాత వీడియోలో ఈ విషయాన్ని అతడు స్వయంగా ధృవీకరించాడు. %ఖఔఖ% సీజన్ 8, ఎపిసోడ్ 5లో అనుష్క శర్మ, కత్రినా కైఫ్‌తో కాఫీని షేర్ చేసుకుంది. ముగ్గురూ ఒకరితో ఒకరు నిజాయితీగా మాట్లాడుతుండగా దర్శకుడు కరణ్ ఏ దిల్ హై ముష్కిల్ చిత్రీకరణ సమయంలో ఆమెను అణిచివేసినట్లు అంగీకరించాడు. ఈ కార్యక్రమంలో అతడు చిందులు తొక్కాడు. మీపై ప్రేమ ఉంది.. క్రష్ ఉండవచ్చు కదా! అని అన్నాడు. అయితే ఈ క్రష్ మ్యటర్ ముగిసి చాలాకాలమే అయింది. ఈ కొత్త సమాచారం విన్న తర్వాత అనుష్క మూగబోయింది. అయితే తన సహచరి అయిన కత్రినా కైఫ్ దాని గురించి తనకు తెలియదని పేర్కొంది. ఆ తర్వాత అనుష్క %--%నీకు నాపై ప్రేమ ఉందని ఇప్పుడే చెప్పారేమిటి?%--% అని ప్రశ్నించింది అనుష్క. సినిమా తీసేప్పుడు మీతో పూర్తిగా లవ్ లో ఉన్నాను.. అని అన్నాడు. అనుష్క శర్మ దానికి మెచ్చుకోవడం చాలా ఫన్నీ. కొన్ని మూగ ప్రేమలు ఎప్పటికీ అలానే చరిత్రలో కలిసిపోతాయి. ప్రేమ ఫలించి ఒక ఆకృతి రావడం అన్నది అరుదు. కరణ్ ప్రేమ కూడా అలాంటిదే. కెరీర్ మ్యాటర్ కి వస్తే... అనుష్క శర్మ ప్రస్తుతం %-%చక్దా ఎక్స్‌ప్రెస్%-%లో నటిస్తోంది. దర్శక-నిర్మాత కరణ్ విషయానికొస్తే, అతడు ఆలియా భట్‌తో కలిసి జిగ్రా చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. అంతేకాకుండా అతడు నెట్‌ఫ్లిక్స్ కోసం భారీ బడ్జెట్ వెబ్-సిరీస్‌కు దర్శకత్వం వహించబోతున్నాడు. దీనికి స్క్రిప్ట్ లాక్ అయింది. 2025 మొదటి త్రైమాసికంలో ప్రారంభిస్తారని సమాచారం. ప్రతిష్టాత్మక వెబ్ సిరీస్ కోసం నటీనటుల ఎంపిక కూడా ప్రారంభమైందని సమాచారం. ఇది 2025 అంతటా తెరకెక్కుతుంది కాబట్టి సిరీస్ 2026లో ఓటీటీలో ప్రసారం అవుతుంది.


# స్టార్ హీరో మేన కోడలు తెరంగేట్రం



నటవారసులు సినీ ప్రపంచంలో అడుగు పెట్టడం, ఇక్కడ స్టార్లుగా ఎదుగుతుండడం చూస్తున్నదే. శ్రీదేవి కుమార్తెలు జాన్వీ, ఖుషీ.. సైఫ్ కుమార్తె సారా అలీఖాన్, చంకీ పాండే కుమార్తె అనన్య పాండే, తివారీ కుమార్తె పాలక్ తివారీ, షారూఖ్ కుమార్తె సుహానా ఖాన్ కథానాయికలుగా దూసుకొచ్చారు. ఇప్పుడు హృతిక్ రోషన్ కజిన్ కూడా కథానాయికగా అదృష్టం చెక్ చేసుకుంటోంది. రవీనా టాండన్ కుమార్తె త్వరలో తెరంగేట్రం చేస్తోంది. ఇంతలోనే బాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో వరుణ్ ధావన్ మేనకోడలు అంజినీ ధావన్ కూడా బాలీవుడ్ లో అదృష్టం పరీక్షించుకుంటోందని సమాచారం. పంకజ్ కపూర్‌తో కలిసి %-%బిన్నీ అండ్ ఫ్యామిలీ%-%తో అంజినీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. అయితే తొలి సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపకపోయినా కానీ, కొత్తగా వచ్చిన ఈ బ్యూటీ తన రెండవ ప్రాజెక్ట్‌ను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటిస్తున్న ప్రతిష్మాత్మక చిత్రం %-%సికందర్%-%లో కీలక పాత్రలో అంజిని నటిస్తోంది. మిడ్-డే కథనం ప్రకారం... సల్మాన్ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో అంజిని నటించారు. అంజినీ ధావన్ పాత్రను త్వరలో చిత్రీకరణ ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. సల్మాన్ సినిమాలో అంజిని పాత్రకు సంబంధం ఏమిటో ఇప్పటికీ అస్పష్టంగా ఉంది. దానికి కారణం కథను కీలక మలుపు తిప్పే పాత్ర ఇదని .. అందుకే ఈ పాత్రను రహస్యంగా ఉంచాలని చిత్ర బృందం భావిస్తోందట. జూనియర్ సల్మాన్ గా పేరున్న, తన వారసుడిగా భావించే వరుణ్ ధావన్ కోసం సల్మాన్ భాయ్ చాలా సహాయం చేసారు. ఇప్పుడు ఆ కుటుంబంలో నటీమణికి అంతే పెద్ద సాయం చేస్తున్నారు. అలాగే దర్శకుడు ఏఆర్ మురుగదాస్‌తో సల్మాన్ ఖాన్ మొదటిసారి కలిసి పని చేస్తున్నారు. రష్మిక మందన్న, సత్యరాజ్, కాజల్ అగర్వాల్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తుండగా, మురుగదాస్ తనదైన మార్క్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ జూన్ 2024లో ముంబైలో ప్రారంభమైంది. సికందర్‌లో శర్మన్ జోషి ఒక ముఖ్యమైన పాత్రలో నటించారని కూడా తెలుస్తోంది. ఈ చిత్రంలో శర్మన్ - సల్మాన్ నడుమ సీన్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయని చెబుతున్నారు. శర్మాన్ పై ఇప్పటికే సన్నివేశాలను చిత్రీకరించారు. అతడు కొంత కాలంగా స్థిరంగా సెట్‌లో ఉన్నాడు. సికందర్ ప్రయాణంలో కీలక వ్యక్తిగాను కనిపిస్తాడని తెలుస్తోంది. ఏఆర్ మురుగదాస్ అతడి బృందం ప్రస్తుతం ముంబైలో రూ.15 కోట్లతో రూపొందించిన భారీ సెట్‌లో డైలాగ్ సన్నివేశాలు, పాటలను చిత్రీకరిస్తున్నారు.

# 'రోజా' ఫేం మధుబాల కుమార్తెలు.. ఇండస్ట్రీ షేకింగే!





జాతీయ ఉత్తమ నటి, రోజా ఫేం మధుబాల సెకండ్ ఇన్నింగ్స్ లో తెలుగు, తమిళ చిత్రాలలో నటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తన వారసత్వాన్ని పరిశ్రమకు పరిచయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని సంకేతాలు అందాయి. మధూ కొన్ని సందర్భాల్లో తన అందమైన కుమార్తెల అద్భుతమైన ఫోటోలను షేర్ చేసుకున్నారు. అవన్నీ వైరల్ అయ్యాయి. ఇద్దరు కొత్త హీరోయిన్లు రాక్ చేయడం గ్యారెంటీ అంటూ అభిమానులు ఆసక్తిని కనబరిచారు. 1999లో వ్యాపారవేత్త ఆనంద్ షాను వివాహం చేసుకున్న మధుకు ఇద్దరు కుమార్తెలు కీయా షా, అమేయ షా ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు వారి తల్లిదండ్రుల పోలికలతో అందగత్తెలుగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ముఖ్యంగా పెద్ద కుమార్తె రూపం అచ్చు గుద్దినట్టు మధూనే పోలి ఉండటంతో అభిమానులు ఆ దివ్యమైన రూపాన్ని ఆరాధిస్తున్నారు. ప్రస్తుతం కీయా, అమేయా అకడెమిక్ స్టడీస్ ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. అదే సమయంలో సోషల్ మీడియాల్లో వారికి భారీ ఫాలోయింగ్ పెరుగుతోంది. తదుపరి సినీఇండస్ట్రీలో కథానాయికలుగా అడుగుపెడతారని అంచనా వేస్తున్నారు. ఇద్దరు దివ్యమైన కుమార్తెలను తెరకు పరిచయం చేసేది ఎప్పుడు మధూ? అని సోషల్ మీడియాల్లో అభిమానులు ప్రశ్నిస్తున్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in